



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం | 11 | మార్చి | 2026 | పేజీలు: 08


ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12వ తేదీన ప్రజా ప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు

## ప్రతిష్టాత్మకంగా

# ప్రగతి ప్రణాళిక





### లక్ష్య సాధనకు అంకిత మవ్వాలి

### ప్రజా ప్రతినిధుల పాలనపై శిక్షణ

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12వ తేదీన ప్రజా ప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు ..మిగతా 2లో

## గ్లోబల్ బ్రాండ్‌గా

# ఇప్పపూల సార

### తెలంగాణ సాంప్రదాయక సారాగా గుర్తించాలి

### 5 వేల ఏళ్ల నుంచే దేశంలో ఇప్పసారా

### ఇప్పసారాతో రాష్ట్రానికి,గిరిజనులకు ఆదాయం

### ఇప్పసారా సేవనంతో ఆరోగ్యం

### ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, అక్షిత న్యూస్ :** రసాయనాలు ఉపయోగించి తయారు చేసే కల్తీ సారా గురించి తాను మాట్లాడటం లేదని, అడవుల్లో సహజంగా దొరికే ఇప్పపూలతో తయారు చేసే సారాను ప్రమోట్ చేయాలని ..మిగతా 2లో

# ఆత్మ విశ్వాసంతోనే లక్ష్య సాధన






### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని జిల్లా కలెక్టర్ ..మిగతా 2లో

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

### ఘనంగా ఎస్ఆర్ఎం స్కూల్ ప్రథమ వార్షికోత్సవం

### గురువును గౌరవించే సంస్కృతిని విద్యార్థులు అలవర్చుకోవాలి

### పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో కార్పొరేట్ విద్యను అందించాలి

### ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి

2





## సమష్టి కృషితోనే

# పంచాయతీల ప్రగతి

### తాగునీటి ఇబ్బందులుండొద్దు

### ప్రజా పాలన, ప్రగతి పథంతో మరింత అభివృద్ధి

### ప్రస్తుత వేసవిలో నీటి సమస్య వస్తే అధికారులే బాధ్యత వహించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి :** గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టి కృషితో పనిచేయాలని బీసీ సంక్షేమం, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ రైతు వేదికలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికపై ప్రజా ..మిగతా 2లో

## సమష్టి కృషితోనే పంచాయతీల ప్రగతి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులతో పాటు, ప్రజాప్రతినిధులపై ఉన్నదన్నారు. తాత్కాలిక ప్రణాళికలతో నీటి ఎద్దడి లేకుండా సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాల్లో నీటి సమస్య వస్తే అధికారలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తిచేసి ఆర్థిక లబ్ధి పొందాలన్నారు. రాబోయే ఎప్రిల్ మాసంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని వెల్లడించారు. గ్రామస్తులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలను చదివిస్తే గ్రామాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరిస్తే తొందరగా పనులు పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి, ఆర్డీవో రమేష్ రాథోడ్, డీఎంహెచ్ఓ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ బ్రాండ్‌గా ఇప్పపూల సార

**మొదటి పేజీ తరువాయి...**

మాత్రమే కోరుతున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పపూలతో తయారు చేసే సారాతో తెలంగాణ బ్రాండ్ ను క్రియేట్ చేయాలని, తద్వారా అటు ప్రభుత్వానికీ ఇటు ఆదివాసీ, గిరిజనులకు కూడా భారీ ఎత్తున ఆదాయం వచ్చేలా చూడాలని తాను ప్రభుత్వాన్ని కోరనున్నామని తెలిపారు. ఇప్పపూల సారా అనేది తన వ్యక్తిగత ఆలోచన అని, కేవలం తాను గిరిజనుల కోసమే దీని గురించి అసెంబ్లీలో మాట్లాడాలని నిర్ణయించుకున్నానని వివరించారు. జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం క్రిక్కిరిసిన విలేఖరుల సమావేశంలో అనిరుధ్ రెడ్డి తాను సారాపై చేసిన వాఖ్యలకు వివరణ ఇచ్చారు. ఇప్పపూలతో సారా తయారు చేయడం అనేది 5 వేల ఏళ్ల క్రితం నుంచే మన దేశంలో ఉందని, అయితే బ్రిటీష్ వాళ్లు మన దేశానికి వచ్చిన తర్వాత వారు తయారు చేసే మద్యాన్ని అమ్ముకోవడానికి ఇప్పసారా తయారీని బంద్ చేయించారని చెప్పారు. గతంలో ఇప్పసారా తాగిన వాళ్లు 115 ఏళ్ల వరకూ బతికే వారని, అయితే ఇప్పుడు తాగుతున్న మద్యం కారణంగా 60 ఏళ్లకే మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పసారాతో లాభాలు ఉన్నాయని, అలాగే కొన్ని నష్టాలు కూడా ఉన్నాయని వీటన్నింటిని గురించి తాను అసెంబ్లీలో మాట్లాడుతానని ఈ విషయంలో తప్పొప్పులు ఏమైనా ఉంటే అసెంబ్లీలోనే సరిదిద్దుకుంటానని అనిరుధ్ అన్నారు. తాను ఇప్పసారా గురించి మాత్రమే మాట్లాడితే కొన్ని మీడియా సంస్థలు వాటికి మసాలాలు జోడించి తాను సారా ప్రభుత్వమే అమ్మాలని, సారా దుకాణాలు మళ్లీ తెరవాలని చెప్పినట్లుగా ప్రచారం చేసాయని వాటిలో వాస్తవం లేదని స్పష్టం చేశారు.

## ఆత్మ విశ్వాసంతోనే లక్ష్య సాధన

**మొదటి పేజీ తరువాయి...**

పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా, శిశు – వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మరియు టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలరన్నారు. ఒకప్పుడు కంటే ఇప్పుడు పబ్లిక్ సర్వీసుల్లో మహిళా ఉద్యోగులు, ప్రజాసేవలో మహిళా ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ కుమార్, డిడబ్ల్యూఓ లలిత కుమారి, డిఆర్డీవో జ్యోతి, జిల్లా అధికారులు, డిఎంఅండ్‌హెచ్‌ఓ, సీడీపీవోలు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా ప్రగతి ప్రణాళిక

**మొదటి పేజీ తరువాయి...**

చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్చి 6వ తేదీన మొదలై మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని, ఆరోగ్యం, అరైవ్- అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోని గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో వారు నిర్వర్తించ వలసిన విధుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. శిక్షణలో ప్రజా ప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల వివరాలు, అర్హులైన ప్రజలకు అదే విధంగా అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవలసిన చర్యల గురించి తెలియజేయాలని తెలిపారు. 99 రోజుల ప్రణాళిక, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అనంతరం తెలంగాణ పంచాయతీరాజ్, మున్సిపల్ యాక్ట్ ల గురించి ప్రజా ప్రతినిధులకు సంక్షిప్తంగా వివరించాలని తెలిపారు. సులభంగా అర్థమయ్యే రీతిలో మాస్టర్ ట్రైనర్ల సహాయంతో ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ సీతారామారావు, సిపిఓ కిషన్ నాయక్, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ,వివిధ ప్రభుత్వ శాఖల జిల్లాఅధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### 99 రోజుల ప్రజా పాలనను విజయవంతం చేయాలి

99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ కుసుమ కుమారి, రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త,పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్ర పరచడం,రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పని చేయాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ కట్ట శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ వంటశాల, కంప్యూటర్ రూమ్,స్కూలుకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్లో ఎలా చేస్తారని అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కుల తెచ్చుకోవాలని, ప్రతి సబ్జెక్టులో నూటికి 70 శాతం మార్కులు రావాలని కలెక్టర్ కోరారు. విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్టు పంపిణీ చేశారు. రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్ కార్యాలయంలను తనిఖీ చేసి పెండింగ్ ఫైల్స్ క్లియర్, త్రాగునీరు, విద్యా, వైద్యం పై వచ్చిన దరఖాస్తులు 10 రోజులలో క్లియర్ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ తహసిల్దార్ వాజిద్, ఎంఈఓ సలీం, ప్రధానోపాధ్యాయులు సుశీల భాయ్,కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**ఘనంగా ఎస్ఆర్ఎం స్కూల్ ప్రథమ వార్షికోత్సవం**

**గురువును గౌరవించే సంస్కృతిని విద్యార్థులు అలవర్చుకోవాలి**

**పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో కార్పొరేట్ విద్యను అందించాలి**

**ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి**

**కోదాడ, అక్షిత ప్రతినిధి :** విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అని పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ ఎస్ఆర్ఎం పాఠశాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ లో నూతనంగా నిర్మించిన ఎస్ఆర్ఎం పాఠశాల ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ కేసినేని శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ముఖ్యంగా 10వ తరగతి







విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకొని ప్రశాంతంగా పరీక్షలు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించి సొంత గ్రామానికి పాఠశాలకు గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు ఎస్ఆర్ఎం పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల కు తక్కువ ఫీజుతో కార్పొరేట్ విద్యను అందించి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని యాజమాన్యాన్ని కోరారు కోదాడ పట్టణంలో కార్పొరేట్ పాఠశాలలకు పోటీపడి నిర్మించి విజయం అందిస్తున్నారని తెలిపారు పాఠశాలలోఅనుభవం ఉన్న అధ్యాపకులతో విద్యను అందించి ఎన్నో విజయాలు సాధించిన పాఠశాల కరస్పాండెంట్ శ్రీదేవిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తను విద్యార్థినిగా విద్యను అభ్యసించినప్పుడు తమ జ్ఞాపకాలను విద్యార్థులకు సూచించారు విద్యను ఏ విధంగా అభ్యసించారొ క్రమశిక్షణతో ఎలా నడుచుకోవాలో పిల్లలకు తెలియజేశారు పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలకు మెమొంటోలు ప్రశంసా పత్రాలు అందజేశారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ రామ్ శెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్, ఏడవ వార్డు కౌన్సిలర్ చైతన్య నాయక్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్,అధ్యాపకబృందం,విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు

# పేదల ఆరోగ్యానికి భరోసా ఇవ్వలేని ప్రభుత్వాలు, దళారులకే వత్తాసు పలుకుతూ ధనాశతో వారిని ప్రోత్సహిస్తున్న ఉన్నతాధికారులు

**పేదల పాలిటి యమకింకరులుగా కొన్ని కార్పొరేట్ దవాఖానాలు**

**ఉచిత ఓపి పేరు చెప్పి వైద్య పరీక్షలు,వేళల్లో మందులు రాస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు**

**వారు చేసే తప్పుడు పరీక్షలకు తలబాదుకుంటూ చేసేదేమీ లేక స్తోమత లేకపోయినా డబ్బులు వదిలించుకుంటున్న పేద రోగులు**






**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్రంలో అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా కొనసాగుతున్న మెడికల్ మాఫియా అరాచకాలు చూసి చూడనట్లు రాజకీయ పార్టీల వత్తిడీలతో తమ పర్సంటేజీలు తాము తీసుకుంటూ సైలెంట్ గా ఉంటున్న వైద్య ఉన్నతాధికారులు.

వరంగల్ హనుమకొండ జిల్లాల్లో ఇటీవల వెలుస్తున్న కొత్త దవాఖానాలు కార్పొరేట్ హంగులతో విచ్చలవిడిగా ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహంతో నడుస్తున్న అనేక దవాఖానాల్లో వైద్యానికి అడ్డు అదుపు లేని ధరలు తమకు తాము నిర్ణయించుకొని రోగుల బాధలను ఆవేదనను రోగి పట్ల బంధువులకు ఉండే సెంటిమెంటును ఆసరా చేసుకొని సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ కార్పొరేట్ వైద్య దిగ్గజాలు.

**ఫీజు పై ఉన్న శ్రద్ధ రోగి ప్రాణాల పై ఉండదా**

వరంగల్లోని న్యూరో,ఆర్తో, కార్డియో, గైనకాలజిస్ట్, గ్యాస్ట్రోఎంట్రాలజీ, కిడ్ని, పన్మలజీ ,వివిధ బాధలతో వస్తున్న పేద రోగులను వరంగల్ చౌరస్తా రాధిక టాకీస్ గల్లీలో హనుమకొండ బస్టాండ్ ప్రాంతంలో అలాగే హంటర్ రోడ్ లో వేలుస్తున్న దవాఖానాల్లో ధరల్లో చాలా వ్యత్యాసాలు కనిపిస్తున్నప్పటికీ జిల్లా యంత్రాంగం అధికార పార్టీ అండదండలతో దవాఖానాలపై ఏ చర్యలు తీసుకోవడం లేదు ఎవరైనా ఫిర్యాదు చేస్తే



సంబంధిత దావకానాల నుంచి ముడుపులు తీసుకుని బాధితునికి మాత్రం మొండి చేయి చూపిస్తున్నాయి.

**మాఫియాగా మారిన పేరు మోసిన డాక్టర్లు**

వరంగల్ హనుమకొండలో గెలుస్తున్న దవఖానాల్లో పూర్వం నుంచి నడుస్తున్న దావకానాల్లో పేరుమోసిన దావకానాలు సైతం చిన్న వైద్యానికి వేళల్లో మందులు రాస్తూ ఆ మందులు కూడా తమ వద్ద దొరికేలా ఫార్మసీ కంపెనీలతో లావాదేవీలు ఏర్పాటు చేసుకొని 60% లాభం ఇచ్చేలా కంపెనీలతో డీలింగ్ చేసుకుని పేద రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆ మందులు తమ వద్ద దొరికేలా బయట ఇంకెక్కడా దొరకకుండా నగరంలోని మండి బజార్లో చెవి, ముక్కు,గొంతు, వ్యాధులకు చికిత్స చేయిస్తున్న డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు సైతం తమ వద్ద మందులు దొరికేలా విపరీత ధోరణి అవలంబిస్తూ రోగుల పాలిట యములుగా మారుతున్నారు.

**జంట నగరాల్లో మెడికల్ మాఫియా**

జంట నగరాల్లో వెలిసిన దవఖానాల్లో అవసరం లేకున్నా అన్ని పరీక్షలు చేయిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో ప్రధాన భూమిక పోషిస్తున్న ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వైద్యులు సైతం తమ దవఖానాల్లో ల్యాబ్స్ ఓపెన్ చేస్తూ దవాఖానాలోనే కౌంటర్ ఓపెన్ చేసి రెండు మూడు దవాఖానాలు నిర్వహిస్తూ పరీక్షలు మందులు ఒకే చోట దొరికేలా సిబ్బందిని తానే నియమించుకొని రోగి బయటికి వెళ్లకుండా ఇక్కడే శట గోపం పెడుతున్నారు.

**ప్రభుత్వ వైద్యులు గా ఉండి ప్రైవేట్ ను ప్రోత్సహిస్తూ**

ప్రభుత్వ వైద్యం చేస్తున్న వైద్యులు ఇతర చోట్ల ప్రైవేటు ప్రాక్టీస్ చేయరాదని నిబంధన ఉన్నప్పటికీ రాజకీయ నాయకుల అండదండలు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇవేమీ లెక్క చేయకుండా ప్రైవేట్ వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యులు దీనిపై ఎన్నిసార్లు పేద ప్రజలు మొరపెట్టుకున్న పట్టింపు లేని పాలకులు నిర్లక్ష్య ధోరణిలో ఉన్న అధికారులు వీరితో లావాదేవీలు నిర్వహిస్తూ పర్సెంటేజీల కోసం పేద ప్రజల ప్రాణాలు తీసేందుకు సిద్ధమవుతున్నారు.

**మేము చేసేదే వైద్యం మేము పెట్టిందే రేటులిమాకు తిరుగులేదు**

మేమింతే మేము చేసేదే వైద్యం మేము ఇచ్చేదే మందులు మేము నిర్వహించేదే పరీక్షలు మా దగ్గర పరీక్ష చేయించుకుంటేనే వైద్యం నిర్వహిస్తాం మా దగ్గర ప్రైవేట్ చూసుకుంటేనే ప్రభుత్వ వైద్యం చేస్తాం ప్రభుత్వ వైద్యం చేసుకుంటే ప్రాణాలు పోతాయి ప్రైవేట్ వైద్యానికి వస్తేనే మీ ప్రాణాలు నిలుస్తాయి అనే విధంగా గ్రామీణ రోగులను ఇబ్బందుల గురి చేస్తూ గ్రామస్థాయిలో పనిచేస్తున్నటువంటి ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యుల సహకారంతో వారికి పర్సంటేజ్ ఇస్తూ దవాఖానాలు నిర్వహిస్తున్నారు.

**మూతపడుతున్న ముష్టి దవఖానాలు**

ఇటీవల నగరంలో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న అనేక దావకానాల తీరు బయటకు రావడంతో దవాఖానాల్లో దోమలు కొట్టుకుంటున్నారు భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడుతున్న వరంగల్లో నిర్వహిస్తున్న దవఖానాలు సైతం త్వరలోనే మూసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు ప్రభుత్వానికి మచ్చరాని విధంగా తీసుకువచ్చే ప్రయత్నాలు చేయాలని పేద ప్రజలు కోరుతున్నారు.

# పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**వరంగల్, అక్షిత బ్యూరో:** దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శ్రీ రాజమాత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పరీక్ష రాయబోతున్న 54 మంది విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు, జామెంటరీ బాక్సులు, పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఇంతేజార్ గంజి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రోహిత్ విచ్చేసి మాట్లాడుతూ పదవ తరగతి జీవితాన్ని మలుపు తిప్పే పరీక్ష అని శ్రద్ధగా చదువుకొని మంచిగా పరీక్షలు రాయాలని వత్తిడి లేకుండా చదువుకుని ఆహ్లాదకర వాతావరణంలో ఒత్తిడి లేకుండా జీవితంలో ఎదగాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఉదయ రెడ్డి మనం బ్రతుకుతూ ఇతరులను బ్రతికిద్దాం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాజేష్, రజిత, శైలజ, ప్రభాకర్, నిశాంత్, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## అవంచ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** తిప్పాజీపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవంచలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గ విద్యార్థులకు పాఠాలు బోధించారు . అదేవిధంగా విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో బోధనా కార్యక్రమాన్ని టిఎల్ఎం సహాయంతో బోధించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమృత మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిలోకి రావాలని , సమాజంలో మార్పులు తేవడానికి తమ వంతు ప్రయత్నించాలని , ఉపాధ్యాయులైన విద్యార్థులకు సూచించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ కె .సంధ్య , జిల్లా విద్యాధికారిగ సనా బేగం , మండల విద్యాధికారిగ నౌ సింబేగం , ప్రధానోపాధ్యాయులుగ బి. జ్ఞానేశ్వరి తదితరులు వ్యవహరించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారెడ్డి రెడ్డి, బాలయ్య , ప్రేమరాజ్ , తిరుపతి రెడ్డి, ఆనంద్, చిరంజీవి, సరస్వతి, తులసి , ప్రశాంత, మల్లయ్య, కవిత, రమాదేవి, లచ్చిరామ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ లో రహదారులు, డ్రైన్‌లు శుభ్రం చేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుట









**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర) ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం 5 వ రోజు నవాబుపేట మండలం లో తీగల పల్లి పంచాయతీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జడ్.పి.సి.ఈ.ఓ ,ఇంచార్జి డి.పి.ఓ వెంకటరెడ్డి తో కలిసి పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ లో రహదారులు,డ్రైన్ లు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. పాఠశాల ఆవరణలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎం.పి.డి. ఓ జయరాం నాయక్,ఎం.పి. ఓ భద్రు నాయక్,పంచాయతీ కార్యదర్శి నరేందర్,సర్పంచ్ లక్మమ్మ నారాయణ,ఉప సర్పంచ్ జి.అనిత రాజు తదితరులు పాల్గొన్నారు

## అసమానతలను రూపుమాపిన అసాధ్యురాలు..!

**మహిళల చిన్నారుల కల్పతరువు!**

**సావిత్రిబాయి పూలే వర్ధంతి నివాళులు**



**వలిగొండ /అక్షిత న్యూస్:** బాలికల విద్య కోసం పని చేసిన భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయురాలు నేటి బాలికలకు మహిళలకు అక్షరాలు నేర్పుతున్న మనందరికీ తొలి మహిళ గురువు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ వలిగొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి వర్ధంతి ఘనంగా బీసీ సంఘం సాయిని యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు సాయిని మాట్లాడుతూ భారత దేశ సామాజిక సంస్కరణల చరిత్రలో గొప్ప స్థానం సంపాదించిన మహనీయురాలు సావిత్రి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంస్కర్తగా ఆమె పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది ప్రతి సంవత్సరం మార్చి 10న ఆమె వర్ధంతిని దేశవ్యాప్తంగా ఘనంగా స్మరించుకుంటారు. సావిత్రిబాయి పూలే కేవలం ఉపాధ్యాయురాలే కాకుండా మహిళల హక్కుల కోసం దళితుల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన మహనీయురాలు సమాజంలో ఉన్న అంద విశ్వాసాలు కుల వివక్ష లింగ అసమానతలను వ్యతిరేకిస్తూ ఆమె ఎన్నో ఉద్యమాలు చేసింది బాల్య వివాహాలు ప్రతి వ్యవస్థ వంటి చెడు ఆచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించింది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమకారుడు శీలం స్వామి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచందర్ రైతు సంఘం నాయకులు యాస రంగారెడ్డి కామ్రేడ్ కొండూరు సత్తయ్య,మస్కు నరసింహ బీఎస్పీ జిల్లా నాయకులు పాలేర్ల నరేష్ బీసీ నాయకులు మెరుగు వెంకటేశం దాసరి లింగస్వామి రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్‌లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆందోళన చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పెట్రోల్ పంపులలో మంటలు చెలరేగినప్పుడు వాటర్ కాకుండా ఇసుక,కార్బన్ డై ఆక్సైడ్,ఫోమ్ ద్వారా అదుపుచేస్తారన్నారు.భవనాల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెలువడే దట్టమైన పొగ కారణంగా ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఈ సమయంలో చేతి రుమాలు మన ముఖానికి చుట్టుకొని నేలపై ప్రాకుతూ ప్రమాదం నుండి భయపడాలని సూచించారు.ఫైర్ ఇంజన్ లో వాటర్ ఫిల్లింగ్ ఇతర ఉపకరణాలు ఎలా ఉపయోగిస్తారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు.ఎన్,ఫైర్ స్టేషన్ ఆఫీసర్ మధుసూధన్ రెడ్డి,లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్.భీకు,డ్రైవర్ కాశీరాం,ఫైర్ ఫైటర్స్ జే.వెంకటేశ్వర్లు,సిచ్.మధు,పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# సమన్వయంతోనే సక్సెస్

**ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి**

**కలెక్టర్ చంద్ర శేఖర్, ఎమ్మెల్యే వేముల వీరేశం**





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి:** అన్ని వర్గాల సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణను అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.

మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సన్నాహక కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అందరూ భాగస్వాములు అయ్యేలా ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మొదటి 15 రోజులు అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ నిర్వహణ చేపట్టాలని, అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. సమస్యలు లేని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందుకు గ్రామ వార్డు సభ్యులు, కౌన్సిలర్లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్య సమస్యలు, ఇతర సమస్యలపై సమీక్షించుకోవాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించాలని, ఇందుకు ఎంపీడీవోలు ,తహసిల్దారులు ముందుగానే నివేదిక సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఉగాది సందర్భంగా సామూహిక గృహప్రవేశాలు చేసేందుకు ఎక్కడైనా చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలోని డంపింగ్ యార్డులు, పార్కులను వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. పాఠశాలలు, హాస్టళ్లు, ఇతర సంస్థలలో ఎలాంటి ఫుడ్ పాయిజన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ చెప్పారు.

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత సమర్థంగా చేరవేయడానికి 99 రోజుల "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పలు సంక్షేమ పథకాలను అందిస్తున్నదని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో ప్రతి శాఖకు ప్రత్యేకంగా రోజులు కేటాయించి ప్రజా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని, సంకల్పంతో పని చేస్తే ప్రతి కార్యక్రమం విజయవంతమవుతుందని, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

నకిరేకల్ నియోజకవర్గంలో గంజాయి సమస్య ఎక్కువగా ఉండేదని, ఇప్పటికే చాలా వరకు కట్టడి చేశామని యువత తప్పుదారిలో పడకుండా అందరూ కలిసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. నకిరేకల్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రారంభించనున్నామని వెల్లడించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా "సురక్షితంగా చేరుకోండి", యువత డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ శాఖ తరపున కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ప్రతినిత్యం అనేక మంది మరణిస్తున్నారని, 2024లో జిల్లాలో 400 రోడ్డు ప్రమాదాలు జరిగితే 2025లో దానిని 360కు తగ్గించామని, ఇందులో 50 శాతం 2 వీలర్ పై వెళ్తున్న వారే చనిపోయారని, అది 90% హెల్మెట్ లేనందువల్లే చనిపోయారన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మన రక్షణమన బాధ్యత అని అన్నారు. నల్గొండ జిల్లాలో 2023లో 59 బ్లాక్ స్పాట్స్ గుర్తించగా 2025 నాటికివాటిని 31 తగ్గించామని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా వెంటనే గ్రామ స్థాయిలో రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న రహదారులు, రోడ్డు ప్రమాదాల విషయాలపై చర్చించాలన్నారు. గంజాయి నివారించడంలో పూర్తి సహకారం అందించాలని, గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే తక్షణమే 8712670266 నంబర్ కి ఫోన్ చేసి తెలియజేయాలని, గత సంవత్సరం జిల్లాలో 53 గంజాయి కేసులు నమోదు చేశామని తెలిపారు.



స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డిఓ అశోక్ రెడ్డి, కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించగా, అంతకు ముందు వైద్య ఆరోగ్య,వ్యవసాయం ,గ్రామీణభివృద్ధి, మెప్మా, హౌసింగ్, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో చేపట్టనున్న కార్యక్రమాలు, ప్రజలకు కల్పించే లబ్ధి అవగాహనపై వివరించారు. ఈ సమావేశానికి నకిరికల్, చిట్యాల మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, ప్రత్యేక అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# అణగారిన వర్గాలకు అక్షర యజ్ఞం

**సావిత్రి పూలే సేవలు అజరామరం**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** షాద్ నగర్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం మాట్లాడుతూ అణగారిన వర్గాలకు విద్యా దీపం వెలిగించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. జేఏసీ చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు అపూర్వమని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపికైన సాయిస్ఫూర్తి కళాశాల విద్యార్థులు




**నోవహమో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై వారి క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్**

**సత్తుపల్లి , అక్షిత న్యూస్:** సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మరోక ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ అయిన నోవహమో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నైవారి క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో సాఫ్ట్ వెర్ ఇంజనీర్ ఉద్యోగాలకు సియస్ఈ, సి యస్ యం,ఏఐ అండ్ డియస్, ఈసిఈ ప్రస్తుతం నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు 17మంది ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నోవహమో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగింది. ఈ ఇంటర్వ్యూలకు కళాశాల నుంచి 66మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు అయినట్లు చెప్పారు. ఈ ఇంటర్వ్యూలను కంపెనీ యొక్క విధానంలో ఆన్లైన్లో రాతపరీక్ష, టెక్నికల్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్ మరియు మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా సాఫ్ట్వేర్ ఇంజినీర్లుగా 17మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిధులు మేనేజింగ్ డైరెక్టర్ యస్ హరిత టెక్నికల్ హెడ్,హెచ్ ఆర్ మేనేజర్ వై.అబిషా రెడ్డి, హెచ్ ఆర్ కో–ఆర్డినేటర్ కె.ప్రసాద్ లు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అదేవిధంగా సాఫ్ట్వేర్ డెవలపర్ ఇంజినీర్లుగా సియస్ఈ విభాగం నుంచి 06మంది,సి యస్ యం విభాగం నుంచి 05మందిని,ఏఐ అండ్ డియస్ విభాగం నుంచి 04 మందిని,ఈసిఈ విభాగం నుంచి 02మందిని మొత్తం 17 మంది ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు.మరో అద్భుత అవకాశం అందిపుచ్చుకున్న తమ కళాశాల ఆణిముత్యాలు అత్యున్నత ప్రతిభ కనబరచి సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు గా ఉద్యోగం సాధించారని వీరి యొక్క విద్య నైపుణ్యం క్షుణ్ణంగా పరిశీలించి వినూత్న విషయాలపై విద్యార్థినీ, విద్యార్థులు కలిగి ఉన్న అవగాహన ద్వారా సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు గా వివిధ కేటగిరీల్లో ఇంజినీర్ల ఉద్యోగానికి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఇంజనీరింగ్ చివరి సంవత్సరం పూర్తి అయిన వెంటనే ఉద్యోగంలో చేరవలసి ఉంటుందని ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు చెన్నైలో ఉద్యోగం చేయవలసి ఉంటుందని వీరికి జీతం సంవత్సరానికి 3.4 లక్షలుఇవ్వటం జరుగుతుందని చెప్పారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా విద్యార్థినీ, విద్యార్థినిలకు అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో చదువుతుండగానే మంచి యంయన్ సి కంపెనీలో ఉద్యోగం సాధించాలని ప్రతి ఒక్కరూ కలలు కంటున్నారు. కానీ ఈ పోటీ ప్రపంచంలో అది అంత ఈజీ అయిన పనికాదు.కళాశాలలో విద్యనభ్యసిస్తుండగానే కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలి. ఈ నేపథ్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగం కోసం ముందుగానే సన్నద్ధం అవ్వాలని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.యాకూబ్, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డియన్ వి కృష్ణారెడ్డి , అన్నీ ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు పాల్గొన్నారు. డిపార్ట్ మెంట్ ప్లేస్ మెంట్ ఇన్ చార్జిలు, కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## పంచాయతీకి కొత్త భవనం

**పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**ఎన్ఆర్ఈజీఎస్ నుండి 20 లక్షలు మంజూరు**

**ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ చందు నాయక్**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్ తెలిపారు. మంగళవారం ఫరూక్ నగర్ మండల పరిధిలోని ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ లో స్థానిక ఎంపీడీవో బన్సీలాల్, ఎంపీఓ జయంత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఈర్ల శ్రీలత, తిరుపతయ్య ల ఆధ్వర్యంలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీకి భవనం లేక గత కొన్ని రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. ప్రస్తుతం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరైనట్లు వివరించారు. స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేస్తే గ్రామంలో సిసి రోడ్డు పనులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపినట్లు సర్పంచ్ చందు నాయక్ వివరించారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన పంచాయతీ భవనాన్ని నిర్మించి ఆదర్శ గ్రామపంచాయతీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రామం నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించేందుకు కృషి చేయాలని సర్పంచ్ ఆకాంక్షించారు. పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పీ ఎన్ జీ గ్యాస్ పైప్ లైన్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డి



**కోదాడ అక్షిత ప్రతినిధి:** స్థానిక గోపిరెడ్డి నగర్ లో ఏర్పాటుచేసిన పీ ఎన్ జీ ఆర్ బి 2.0 డ్రైవ్ లో భాగంగా ఇంటింటికి పైప్ లైన్ ద్వారా గ్యాస్ సప్లై చేయడానికి స్మార్ట్ మీటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎల్. పి. జి తో పోలిస్తే పైప్ లైన్ గ్యాస్ ధర తక్కువ మరియు ప్రమాదాలు జరగడానికి వీలు లేకుండా అందరికి ఉపయోగకరం గా ఉంటుంది అని ఆమె అన్నారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,రాను రాను నియోజకవర్గం మొత్తం ఇదే విధంగా పైప్ లైన్ గ్యాస్ సప్లై కి తమ వంతు సహాయ సహ కారాలుఅందిస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో మెగా గ్యాస్ కంపెనీ మేనేజ్మెంట్, మరియు వార్డ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ రిటైర్డ్ టీచర్ల బెనిఫిట్స్ తక్షణమే విడుదల చేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో ఏళ్ల తరబడి సేవలు అందించి పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్లకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా నలుమూలలకు చెందిన చెందిన అంగన్‌వాడీ రిటైర్డ్ టీచర్లు తమ సమస్యలపై ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది అంగన్‌వాడీ టీచర్లు రిటైర్ అయినప్పటికీ, నేటికీ వారికి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకపోవడం దారుణమని అన్నారు.

వినతి పత్రంలోని ప్రధాన సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ రిటైర్డ్ టీచర్లు అందరూ ఐక్యంగా నిలబడి తమ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.



గతంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా రిటైర్ అయిన టీచర్లకు రూ. 2,00,000, ఆయాలకు రూ. 100,000 తక్షణమే చెల్లించాలి.

సుదీర్ఘ కాలం సేవలు అందించిన వీరికి గౌరవప్రదమైన నెలవారీ పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు, బిల్లులను వెంటనే క్లియర్ చేయాలను అన్నారు.

ఈకార్యక్రమంలో పాల్గొని వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, ఓరుగంటి యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కె. రామస్వామి, బికేఎమ్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, అంగన్‌వాడీ రిటైర్డ్ టీచర్స్ యూనియన్ నాయకురాలు ఏ. యామిని, జి. నాగమణి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత...

### పరిశుభ్రతలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి...

### జిల్లా కలెక్టర్. హరిత



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కె . హరిత అన్నారు.ప్రజాపాలనః ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పిల్ల ఉద్యానవనంలో మంగళవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తే పట్టణాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఉద్యానవనాలను సందర్శించే వారికి ఆహ్లాదకరమైన వాతవరణాన్ని కల్పించేలా పర్యావరణాన్ని రక్షించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశంలో పడేయకుండ చెత్త కుండీలో వేయాలన్నారు. ఉద్యానవనంలో మొక్కలు, గడ్డి, ఎండి పోకుండ ప్రతిరోజు నీరందించాలని నిర్వహకులకు సూచించారు. ఉద్యానవనం పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ పాలకవర్గం దృష్టి సారించాలన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులు ప్రతి రోజు చేపట్టాలన్నారు. చెత్తను తొలగించాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండ మందులు స్ప్రే చేయాలన్నారు. పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ,స్వచ్చత పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, మూసిపాల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎం డి అహ్మద్ ,మున్సిపల్ కమిషనర్ గజానంద్ కౌన్సిలర్లు వినోద్, స్వప్న రాణి,కృష్ణమ్మ, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితుల నష్ట పరిహారాన్ని పెంచాలి

### న్యాయం చేయాలంటున్న భూమి కోల్పోతున్న రైతులు



**వలిగొండ /అక్షిత న్యూస్:** గౌరెల్లి నుండి భద్రాచలం వరకు సుమారు 189 కిలోమీటర్లు నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణం కోసం భూ సర్వే కోసం వచ్చిన అధికారులను ఎదుల్ల గూడెం మల్లేపల్లి దాసిరెడ్డిగూడెం సంగెం గ్రామాల రైతులు అధికారులను అడ్డుకున్నారు. అనంతరం రైతు మలుగ రవీందర్ మాట్లాడుతూ మాకు ఇవ్వవలసిన పరిహారాన్ని పెంచిన తర్వాతనే ప్రకటించిన తర్వాతనే సర్వే ప్రారంభించాలని వారు కోరారు. త్రిబుల్ ఆర్ బాధితులకు ఏ విధంగానైతే నష్టపరిహారం చెల్లించారో మాకు కూడా అదే విధంగా చెల్లించాలని వారు వాపోయారు. భూమిని సేద్యం చేసుకుంటూ జీవనోపాధి గడుపుతున్న నేపథ్యంలో ఎలాంటి సమాచారం లేకుండా భూ సర్వే చేయడానికి అధికారులు ఎలా వస్తారని వారు ప్రశ్నించారు పండే భూమిని కోల్పోతే మా కుటుంబాలకి ఉరితాడే దిక్కని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం అక్కడికి తాహసిల్దార్ వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ పరిహారం పెంచిన తర్వాతనే సర్వే ప్రారంభించాలని వారు పట్టుబట్టారు.ఈ కార్యక్రమంలో రాపోలు గోపి దేవరపల్లి భూపాల్ రెడ్డి, మల్ల వెంకటేష్ నారీ రమేష్ రావుల సంజీవరెడ్డి, భీమిడి మల్లారెడ్డి రైతులు పాల్గొన్నారు

# బడులకు మౌలిక వసతుల కల్పన



### హాస్టళ్లు, పాఠశాలలు, కళాశాలల అవసరాలపై సమీక్ష

### కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల, జగ్గారెడ్డి

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ గర్ల్స్, బాయ్స్ హాస్టళ్లు, హై స్కూల్‌లు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో బాత్‌రూమ్‌లు, అదనపు తరగతి గదులు, స్వంత భవనాలు, మంచినీటి వసతుల కల్పన కోసం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో ఏప్రిల్ 10వ తేదీ లోపల హాస్టళ్లు, పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన వసతులపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి, నిర్మల మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పరిశ్రమల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల ద్వారా 60 శాతం, మిగిలిన 40 శాతం నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సమకూర్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమీక్ష సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కల్పన కోసం రూ.50 లక్షలు కేటాయించాలని నిర్ణయించారు. మహిళా డిగ్రీ కళాశాలలో అదనంగా 10 తరగతి గదులు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. బాలికల జూనియర్ కళాశాలలో రూ.75 లక్షలతో ఆడిటోరియం, 10 తరగతి గదులతో మొదటి అంతస్తు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ తాను ఇటీవల విద్యాసంస్థలను సందర్శించినప్పుడు హాస్టల్ వసతి లేకపోవడంతో చాలామంది అమ్మాయిలు చదువును మధ్యలోనే మానేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సంగారెడ్డితో పాటు జహీరాబాద్, వికారాబాద్, నర్సాపూర్, పిట్లం తదితర ప్రాంతాల నుంచి విద్యార్థినులు ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నారని పేర్కొన్నారు. ఇకపై హాస్టల్ వసతి లేదనే కారణంతో విద్యార్థినులు అడ్మిషన్లు పొందలేని పరిస్థితి ఉండకూడదని, సంగారెడ్డి నియోజకవర్గంలోని అన్ని హాస్టళ్లలో తగినంత వసతి కల్పించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కనీసం 500 మంది విద్యార్థినులకు సరిపడేలా హాస్టల్ భవనాలు నిర్మించాలని నిర్ణయించారు. బాయ్స్ జూనియర్ కళాశాలలో 12 మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో మున్సిపల్ సిబ్బంది ద్వారా శానిటేషన్ పనులు చేపట్టేలా చూడాలని నిర్ణయించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ పనులకు సంబంధించిన అంచనాలను ఏప్రిల్ 10లోగా సమర్పించాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. అదే రోజున మరోసారి సమావేశమై పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి వేగవంతమవుతుందని జగ్గారెడ్డి, నిర్మల పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఓ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. అలాగే సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత, వైస్ చైర్మన్ షఫీ, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లె సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు, సీడీసీ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిద్రప్ప రఘు గౌడ్, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ రెడ్డి, పార్టీ నాయకులు జార్జ్, సిద్దన్న, బుచ్చి రాములు, మోతి, కంది సర్పంచ్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు




**దేవరకద్ర ,అక్షిత న్యూస్:** దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా వ్యవరించి అందరిని అలరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. కలెక్టర్ గా శ్వేతా మహంతి, డి ఈ ఓ గా సాయి వరుణ్ తేజ్, ఎంఈఓ తనుజశ్రీ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం గా బల్సు చందన లు పాఠశాల ను సందర్శించి తనిఖీ చేయడం అందరిని ఆకట్టుకుంది. హెచ్ యం గా యం. నవ్య శ్రీ ఉపాధ్యాయులు గా తారక రాము, బాలకృష్ణ, అఖిల, అమూల్య, సౌమ్య,అర్చన, ఆశమ్మ, వైష్ణవి, కావ్య శ్రీ, ఇందు,లక్ష్మీ, సుప్రియ, జగదీశ్, గోపాల కృష్ణ లు ఉపాధ్యాయులుగా వ్యవరించారు.ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కల్పన, ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, విద్యా వాలింటర్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చాలి

### 16 నుండి సిపిఎం ఆధ్వర్యంలో నిరవధిక నిరహార దీక్షలు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చి రాబోయే రాష్ట్ర బడ్జెట్లో 40 కోట్ల రూపాయల కేటాయించి నూతన భవనం నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి జరిగే నిరవధిక నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక రావనపేట రహదారి బంగ్లాలో నిరాహార దీక్షల కరపత్రాన్ని అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 60 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రి పరిసర మండల గ్రామాల ప్రజలకు వైద్య సౌకర్యాలు అందిస్తూ నేడు సమస్యల వలయంలో ఉన్నదని అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేటు ఆసుపత్రులని ఆశ్రయించాల్సి వస్తుందని. రోజుకు 400 మంది అవుట్ పేషెంట్లు వస్తున్న కనీసం రోగులకు తగ్గ డాక్టర్లు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన, ప్రజలు అనేక దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న పాలకులు చొరవ చూపడం లేదని అన్నారు. ఎన్నికల అప్పుడు ప్రజలను మాయమాటలు చెప్పి మధ్య పెట్టడం తప్ప అడుగు ముందుకు పడడం లేదని. ఏరియా ఆసుపత్రి బోర్డు పెట్టి 15 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ 30 పడకలకే పరిమితమైందని అన్నారు.వెంటనే బడ్జెట్ సమావేశల్లో వంద పడకల ఆసుపత్రికి ప్రత్యేక నిధులు కేటాయించాలని లేని పక్షంలో మండల వ్యాప్త ప్రజలను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టీడీపీ మండల నాయకులు ఫజల్ బేగ్, సిపిఐ మండల నాయకులు రచ్చ యాదగిరి,ఏంఆర్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమతు, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు,గన్నేబోయిన విజయభాస్కర్, ఎండీ రషీద్, బావండ్లపల్లి బాలరాజు, బోడిగే రజిత,పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఆవనగంటి స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహా, పల్లె సత్యం,మేడి గణేష్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, శాఖ కార్యదర్శులు గోగు లింగస్వామి, శానగొండ వెంకటేశ్వర్లు,పెండెం భ్రహ్మయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్





**కరీంనగర్ అక్షిత బ్యూరో :** జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాశీను మంగళవారం కలెక్టర్ చిత్ర మిశ్రా రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ పనితీరు, గదుల్లో ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ లక్ష్మి కిరణ్, ఆర్డీవో కె. మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేనీ శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి దేవిశెట్టి నవీన్ కుమార్, టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెల్లి రవీందర్ బీఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# 15న చలో బడంగ్ పేట్



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ, (బిఎస్పీ) వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరాం 92వ జయంతి సభ వాల్ పోస్టర్లను బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి అసెంబ్లీ ఇన్చార్జి ముని స్వామి మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లోని బడంగ్ పేట్ లో బిఎస్పీ పార్టీ, వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరాం 92వ జయంతి సందర్భంగా - బిఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ నాయకత్వంలో హైదరాబాద్ బడంగ్ పేట్ లో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ ఉద్యమం ద్వారా తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించిందని, మాన్యవర్ కాన్షిరాం చూపించిన మార్గంలో తెలంగాణ రాష్ట్రములో బహుజన ఉద్యమం చేస్తే బహుజనులకు రాజ్యాధికారం సిద్దిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశానికి గుండెకాయ అయినటువంటి ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రములో బాబాసాహెబ్ డా. అంబేద్కర్, మహాత్మా జ్యోతిభాఫూలేల మార్గంలో బిఎస్పీ పార్టీని స్థాపించి, 4 సార్లు బిఎస్పీ పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చిన ఘనత మాన్యవర్ కాన్షిరాం అని కొనియాడారు. భారతదేశ బహుజనుల రాజకీయాల దశ, దిశ మార్చిన గొప్ప నాయకుడు మాన్యవర్ కాన్షిరాం అని పేర్కొన్నారు. దేశంలోని ఆధిపత్య పార్టీలు డబ్బునోళ్లను, కులం ఉన్నోళ్లను పార్లమెంట్, అసెంబ్లీలకు పంపితే - సమాజంలో మెజారిటీ ఓట్లు ఉన్న బహుజనులను పార్లమెంట్, అసెంబ్లీలకు పంపిన ఘనత మాన్యవర్ కాన్షిరాం అని స్పష్టం చేశారు. ఇంతటి మహనీయుని 92వ జయంతి కార్యక్రమానికి అసెంబ్లీలోని బహుజనులు అంత పెద్దఎత్తున్న తరలివచ్చి జయంతి సభను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అంజి, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణ, లక్ష్మణ్, నాగ శేషు, అశోక్, ఆది వసంత కుమార్ పాల్గొన్నారు.

# మిలీనియం మార్చ్ సక్సెస్





**కరీంనగర్, అక్షిత బ్యూరో :** తెలంగాణ ఉద్యమకారుల జేఏసీఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ గన్ పార్క్ వద్ద నిర్వహించిన మిలీనియం మార్చ్ విజయవంతం అయినట్లు ఆ సంఘం చైర్మన్ వెంకట మల్లయ్య, కరీంనగర్ నగర అధ్యక్షుడు గోడిశల రమేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది ఉద్యమకారులు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.గన్ పార్కు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, విమలక్క, అద్దంకి దయాకర్, చీమ శ్రీనివాస్, ప్రఫూల్ రాంరెడ్డి,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉత్తర తెలంగాణ అధ్యక్షులు ఐల ప్రసన్న , కరీంనగర్ జిల్లా ప్రచార కార్యదర్శి వొడ్నాల రాజు,మంద వెంకన్న, నర్సిశీగోజు సాగర్, తోట రాకేష్,చిందశీ రాజేశం, బూర్ల ప్రకాష్, వాసం సత్యనారాయణ, బండ గోపాల్ రెడ్డి, గాజర్ల పెంటయ్య, లింగంపల్లి సత్యనారాయణ, పల్లె మురళి, పెద్దపల్లి మధుసూదన్, తోట రాకేష్, ఐల ప్రసన్న, కళ్యాణపు రేఖ, తిరుమల్ రెడ్డి, రాధ, సరస్వతి,రోజా,ఇరుముల్ల మల్లేశం, ఆసియా సుల్తానా,అలువాల రాజు,రాజేంద్ర ప్రసాద్ మహిళా ఉద్యమ కారులు 300 మంది పాల్గొన్నట్లు తెలిపారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక


# వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువుల నాణ్యతపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా మహిళలు బంగారం, పట్టు వస్త్రాల విషయంలో మోసపోకుండా జాగ్రత్త వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ (పురపాలక అధ్యక్షురాలు) పెండెం లక్ష్మీ రామానంద్ సూచించారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (స్వచ్ఛంద సంస్థ) ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ప్రపంచ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. నిత్యం మహిళలు ఉపయోగించే బంగారం, పట్టు వస్త్రాల నాణ్యతపై ఈ స్వచ్ఛంద సంస్థ అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.




సంస్థ జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో బి.ఐ.ఎస్ (భారతీయ ప్రమాణాల సంస్థ) రాష్ట్ర డైరెక్టర్ (సంచాలకుడు) అభి సాయి మాట్లాడుతూ.. 2021 నుంచి బంగారు నగలపై హాల్‌మార్క్ (నాణ్యత ముద్ర) తప్పనిసరి అయిందని, నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులకు రూ. లక్ష నుంచి రూ. 5 లక్షల వరకు జరిమానా, ఏడాది నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. వినియోగదారులు మొబైల్ అప్లికేషన్ (మొబైల్ యాప్) ద్వారా ఆరు అంకెల గుర్తింపు సంఖ్యను సరిచూసుకోవాలని, ఆహార పదార్థాలకు ఆహార భద్రత ప్రమాణ గుర్తు, విద్యుత్తు వస్తువులకు భారతీయ ప్రమాణాల గుర్తు చూసి మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు.



అనంతరం రాష్ట్ర వినియోగదారుల వేదిక ప్రతినిధి శంకర్ లాల్ మాట్లాడుతూ పట్టు వస్త్రాలపై పట్టు నాణ్యత గుర్తు ఉంటేనే కొనాలని, దారాలను కాల్చినప్పుడు వెంట్రుకలు కాలిన వాసన వస్తేనే అది అసలైన పట్టు అని వివరించారు. మున్సిపల్ కమిషనర్ (పురపాలక అధికారి) కాట భాస్కర్ మాట్లాడుతూ నాణ్యత తనిఖీల్లో తమ సహకారం ఉంటుందని, ఈ అవగాహనను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని సంస్థ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ (అధిక్షకులు) డాక్టర్ జగదీష్, వినియోగదారుల మండలి నేతలు కె. దామోదర్, బండ శ్రీనివాసరావు, ఈగ సత్యనారాయణ, కె. లక్ష్మయ్య, బెజ్జంకి ప్రభాకర్, బోయిని వెంకటస్వామి, అంగన్‌వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, గుడి అరుణ, సూపర్వైజర్ (పర్యవేక్షకురాలు) రమాదేవి, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్ పనులను ప్రారంభించిన సర్పంచ్



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామంలో ఎం జి యన్ ఆర్ ఇ జీ యస్ నిధులతో మంజూరైన 10 లక్షలు అలాగే సీఆర్ఆర్ నుంచి ఐదు లక్షలు కలిపి15 లక్షల విలువగల సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏశబోయిన వెంకటేశం,వార్డ్ నెంబర్లు పంది మహేష్,కొమ్ము స్వామి,గ్యార నరేష్,మర్రిపల్లి దశరథ,మణిపూరి మార్కండేయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏశబోయిన రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వకుంట్ల రంగా రెడ్డి, కల్వకుంట్ల సుదర్శన్ రెడ్డి,మల్లెల సిద్దులు,దంతురి విజయ్ కుమార్,ఏశబోయిన స్వామి, కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు జక్క దయాకర్ రెడ్డి,కల్వకుంట్ల అమరేందర్ రెడ్డి,రిటైర్డ్ ఎంఈఓ కుకునూరి నర్సింహా రెడ్డి,మేడి వెంకటేష్,మచ్చ నర్సింహా,కారోబార్ పంది స్వామి తదితరులు పాల్గొన్నారు..

## నిజం చెప్పే ధైర్యం లేని వ్యక్తులు సమాజానికి పెద్ద ముప్పు

**డా. పీటర్ నాయక్ లకావత్ (మోటివేషనల్ స్పీకర్)**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ప్రశ్న అడిగితే సమాధానం చెప్పలేక తప్పించుకొని తిరిగేవారు నిజాన్ని ఎదుర్కొనే ధైర్యం లేని వారు. తమ తప్పులను ఒప్పుకోవడం రాక బాధ్యత తీసుకోవడం రాక అబద్ధాల వెనుక దాక్కొని బ్రతకడం వారి అలవాటుగా మారిపోతుందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ––డా. పీటర్ నాయక్ లకావత్ అన్నారు. నిన్న నేలకొండపల్లిలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తులు తమ బలహీనతను దాచుకోవడానికి ఎన్నో మార్గాలు వెతుకుతారు. కానీ నిజం ఒక రోజు బయటపడకుండా ఉండదు. నిజాన్ని దాచిపెట్టే ప్రయత్నం ఎంత ఎక్కువైతే, వారి వ్యక్తిత్వ పతనం అంత స్పష్టంగా కనిపిస్తుంది.నిజమైన ధైర్యం ఉన్న వ్యక్తి చేసిన పనికి సమాధానం చెబుతాడు. తప్పు జరిగితే దాన్ని ఒప్పుకుంటాడు. అదే నిజమైన ధైర్యం అదే నిజమైన పౌరుషం. ఆత్మగౌరవం ఉన్న మనిషి ప్రశ్నల నుండి పారిపోడు. కానీ సిగ్గు బాధ్యత నైతికత లేని వారు మాత్రం సమాజంలో తిరుగుతూ మాట తప్పిస్తూ తమ నీచత్వాన్ని తామే బయటపెడుతుంటారు.చివరికి సమాజం గౌరవించేది అబద్ధం చెప్పేవారిని కాదు –– నిజం కోసం నిలబడే వారినే. నిజం నుండి పారిపోవడం పిరికితనం. నిజం ముందు నిలబడటమే నిజమైన పౌరుషమని అన్నారు.

## నేలకొండపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రీ భక్త రామదాసు స్మారక గ్రంథాలయం ప్రారంభం

### 1984-89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రెండు లక్షల వ్యయంతో గ్రంథాలయం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984–89లో చదువుకున్న పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో వారు చదువుకున్న పాఠశాలలో విద్యార్థుల కోసం శ్రీ భక్త రామదాసు స్మారక గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ గ్రంథాలయాన్ని నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి పూర్వ విద్యార్థుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చలపతిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గోపగాని రమేష్ రిటైర్డ్ హెచ్ఎం రాజు లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, నేలకొండపల్లి ఎస్టివో మోదుగు వేలాద్రి హాజరై మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రకృతి వైద్యుడు కేవై రామచంద్రరావు మాట్లాడుతూ నేలకొండపల్లి హైస్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 1984–89 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు పసందైన వంటకాలతో సహపంక్తి భోజనాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో డ్యాన్సులతో అలరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ గండికోట భాస్కర్ ఎంఈఓ చలపతిరావు హెచ్ఎం రమేష్ డాక్టర్ కేవై రామచంద్ర రావు రిటైర్డ్ హెడ్మాస్టర్ రాజు తెలుగు ఉపాధ్యాయురాలు ఝాన్సీ గణితం ఉపాధ్యాయుడు ప్రభాకర్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ గుప్తా పూర్వ విద్యార్థులు ములుగు రాఘవేంద్రరావు మల్లికార్జున శ్రీనివాసరావు పాపారావు రేలా నరసింహారెడ్డి వెంకటేశ్వర్లు ప్రమీల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు 2026 గా జగిత్యాల పట్టణానికి చెందిన జి రచన ఎంపిక




**జగిత్యాల, మార్చి10,అక్షిత బ్యూరో:** జగిత్యాల పట్టణములోని గోవింద్ పల్లి లో నివసిస్తున్న విద్యా వేత్త జి రచన ఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు 2026 కు ఎంపిక అయ్యారు

ఈ ఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు 2026 ఆర్గనైజరు ఫోర్త్ స్క్రీన్ ఎడ్యుకేషన్ కొలాబరేషన్ విత్ పండిట్ ధర్మ ప్రకాష్ శర్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ( రాజస్థాన్ ) వారు రచనను ఈ 2026 సంవత్సరం నకు ఎంపిక చేసారు సపోర్టింగ్ ఉమెన్ లెడ్ ఎడ్యుకేషన్ ఈ అవార్డును ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి అంటే ఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు ఎవరిని గుర్తిస్తుందంటే ఎవరైతే ఇతరులలో మార్పును తీసుకొస్తూ, అనగా మహిళల్లో చైతన్య నింపుతూ మహిళలను ఉన్నతంగా తీర్చిదిద్దుతారో అలాంటి వారిని గుర్తించి అవార్డు ని ఇస్తుంటారు ఇది ఆన్లైన్ ఓటింగ్ తో పాటు ఆ సమస్త ఎవరైతే కరెక్ట్ పర్సన్ అనుకుంటారో వారికి ఈ అవార్డు ఇవ్వడం అనేది జరుగుతుంది అందులో భాగంగా మార్చ్ 08 న జరిగిన మహిళా దినోత్సవం సందర్భంగా ఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు 2026 కు జి.రచన జూనియర్ లెక్చరర్ ( ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్) ఎన్నిక కావడం జరిగింది అని మా ప్రతినిదికి తెలిపారు ఈ అవార్డ్ పొందటం పట్ల బంధువులు ,అధ్యాపకులు , మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు మునుముందు ఇలాంటి అవార్డులు మరిన్ని పొందాలని కోరారు